ఉచిత వైద్య శిబిరం

అత్తాపూర్: ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొండ్ర సంగీతాగౌరీశంకర్ వెల్లడించారు. చిన్న అనంతగిరి శివాలయంలో రోటరీ గ్లోబల్ చాంపియన్స్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మొండ్ర సంగీతాగౌరీశంకర్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోటరీ మెడికల్ క్యాంప్ అసిస్టెంట్ గవర్నర్ నరసింహ, సుశీల, కర్ణకిరణ్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ కార్యదర్శి డాక్టర్లు లక్ష్మి, బీజేపీ నాయకులు ఎం.కొమురయ్య, మల్లారెడ్డి, సహదేవ్‌రెడ్డి, హరినాథ్, మధు, బిట్కూరి సిద్ధేశ్వర్, ఎల్.వెంకటేష్, ముఖేష్ బిరాదార్, విజయ్‌కుమార్ తదితరులున్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మొండ్ర సంగీతాగౌరీశంకర్

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రాజేంద్రనగర్: సీఎం కేసీఆర్ లాంటి వ్యక్తి దేశంలో ఎక్కడాలేడని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని కమీషన్ తెలంగాణలో రేషన్ డీలర్ల సంక్షేమం కోసం 70 పైసల నుంచి రూ.1.40 పైసలకు పెంచడం హర్షించదగిన విషయమన్నారు. ప్రమాద బీమా కింద మరణిస్తే రూ.5 లక్షలు, ఆరోగ్య బీమా కింద ఐదు లక్షలు, డీలర్లు మరణిస్తే రూ.10 వేలు డీలర్ల సమస్యలు పరిష్కరించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సర్కిల్ రేషన్ డీలర్ల అధ్యక్షుడు జావీద్, ప్రధాన కార్యదర్శి ఓం శివ, కోశాధికారి జహీర్‌ఉద్దీన్, సలహాదారులు శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, అదిరాల నర్సింహ్మా, జైపాల్‌రెడ్డి, కృష్ణ, రాజు, తలారి శ్రీరాములు, ఉమర్ సిద్ధిఖ్, చంద్రమౌళి, రామకృష్ణ, కాశీదాస్, ఇబ్రహీం, సజ్జాద్, రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు యాదమ్మయాదవ్, చంద్రకళ, వసంత, రగడంపల్లి శ్రావణ్‌కుమార్, సీనియర్ నాయకులు అనుముల జాన్‌పాల్, రాధేశ్యామ్, శ్రీవర్ధన్‌రెడ్డి, రఘుముదిరాజ్, పచ్చ శ్రీనివాస్, దేవదాస్, దేవేందర్, శివగౌడ్, విశాల్, ప్రశాంత్, కమల్ తదితరులున్నారు.

గద్దర్‌కు నివాళులు

శంషాబాద్: ప్రజాకవి గద్దర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుధవారం జాతీయ కార్యవర్గ సభ్యులు దేవేందర్ మాట్లాడుతూ.. గద్దర్ తన జీవితమంతా అట్టడుగు వర్గాల అణచివేత సామాజిక, ఆర్థిక అసమానతలపై గొంతెత్తి నినదించి పాలకుల తీరును ఎండగట్టారన్నారు. గద్దర్ మరణం తెలంగాణ ప్రజానికానికి అభ్యుదయవాదులకు తీరనిలోటన్నారు. అకాలమరణానికి గురైన సియాసత్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతి చెందడం తీవ్ర విచారకరణమన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు కె. సుదర్శన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, కోశాధికారి భాను తదితరులున్నారు.



నివాళులర్పిస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

శంషాబాద్ తహసీల్దార్‌గా నాగమణి

శంషాబాద్: శంషాబాద్ తహసీల్దార్‌గా కొప్పెర నాగమణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం ఉద్యోగులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి సన్మానించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్‌కు బదిలీ అయ్యారు.

బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్‌కు సన్మానం

అత్తాపూర్: రాష్ట్రంలో బీజేపీ ఎదురులేని శక్తిగా మారుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ వెల్లడించారు. జాతీయ బీజేపీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ పలు సమావేశాలకు బుధవారం హాజరయ్యారు. హైదరాబాద్‌కు వచ్చిన ఆయనను ఈ సందర్భంగా రాచూరి రాజశేఖర్ కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతం, పలు సమస్యలపై చర్చించారు.



సమస్యల పరిష్కారానికి కృషి

రాజేంద్రనగర్: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశలు పాటుపడుతున్నామని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని అప్కో కాలనీలో ఆయన జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి బుధవారం పర్యటించారు. డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర వాటిని తొలి ప్రాధాన్యతను ఇస్తూ.. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జాశ్వ, భద్రయ్య, బుచ్చిరెడ్డి, ఎల్.వి.రెడ్డి, పాండు, కృష్ణవేణి, పావని, ఆంజనేయులు, భానుప్రకాష్, అవినాష్, నాయకులు పాల్గొన్నారు.



అప్కో కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

రాజేంద్రనగర్: యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్‌లో యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ముఖ్య అతిథిగా యువజన నాయకుడు అభిలాష్‌ముదిరాజ్ హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఖచ్చితంగా ఎగురవేస్తామన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉంటూ.. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇన్‌చార్జి జీషన్, ముడిమాల శ్రీకాంత్, బబ్లూ, రవి, ఐలేష్‌యాదవ్, కస్తూరి భరత్, సతీష్‌యాదవ్, చందు, సునీల్, రూబెన్స్, సాయి, అఫ్రోజ్, గౌస్, శంకర్, మనోహర్, బాలు, ఏ.మహేష్, సాయి, వంశీ, దుర్గారావు, మహేష్, సందీప్, నిఖిల్, యశ్వంత్, అజయ్, కళ్యాణ్, బబ్లూ, సతీష్, సందీప్, సాయి, లడ్డూ తదితరులున్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ర్యాలీ

శంషాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు బుధవారం 'మెరీ మిట్టీ, మేరా దేశ్' ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. దేశంకోసం ప్రతి పౌరుడు తనవంతు సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ మాధవరెడ్డి సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బండ్లగూడ: హిమాయత్‌సాగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యాపీఠం ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరస్వతీ విద్యాపీఠం, భవానీ కాలనీ, శ్రీరి ఎన్‌క్లేవ్, శ్రీనివాస ఎన్‌క్లేవ్, ధర్తి లేఅవుట్, ఆనంద్‌నగర్, కృష్ణానగర్, శివాజీయూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగీర్, పోచమ్మ దేవాలయం, వికాస్‌నగర్, కాళీమందిర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పీరంచెరువు, శివసాయినగర్, బైరాగిగూడ, శివపురి, రాంరెడ్డి ఎన్‌క్లేవ్, గంధంగూడ, భవానీకాలనీ, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా కోతలు విధిస్తున్నామన్నారు.

తల్లి, కూతురు అదృశ్యం

శంషాబాద్: తల్లి, కూతురు అదృశ్యమైన ఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. పట్టణంలోని సాతంరాయిలోని పల్లెం రాజు భార్య (23) గత కొంత కాలంగా భర్తతో విడిగా ఉంటోంది. తన కూమార్తె శృతితో కలిసి ఈ నెల 7 న ఇంటి నుంచి బయటికి వెళ్లింది. తన గురించి వెతకొద్దని తల్లిదండ్రులకు ఫోన్‌లో చేసి చెప్పింది. ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో తల్లిదండ్రులు బుధవారం ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న వరద బాధితుడి మృతి..

వరదలో మునిగి తీవ్ర అస్వస్థతకు గురైన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మృతిచెందిన ఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గత నెల 7 రాత్రి ఓ వ్యక్తి శంషాబాద్ పట్టణంలో వరదలో కొట్టుకుపోతున్నట్లు 100కు కాల్ చేశాడు. సమాచారం ఆధారంగా పోలీసులు అతడిని కాపాడి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ.. అతడు బుధవారం మృతి చెందాడు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.